www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 14 జనవరి 2023
5
అన్నమయ్య



సంక్రాంతి కవి సమ్మేళనానికి 'గంగనపల్లి'కి ఆహ్వానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

బద్వేలుకు చెందిన బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే సంక్రాంతి సంబరాలకు రాజంపేటకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు, తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ ఆహ్వానం అందుకున్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 11 మంది కవులు ఈ కవి సమ్మేళనానికి హాజరవుతున్నారు. కళాపీఠం అధ్యక్ష, కార్యదర్శులు గంగపాని సాంబశివారెడ్డి, బలపనూరు శంభూప్రసాద్ నుంచి ఆయనకు ఆహ్వానం అందింది. సంక్రాంతి పర్వదినం ప్రాధాన్యతను వివరిస్తూ, సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలుకుతూ కవులు తమ తమ కవితలను వినిపించనున్నారు.



గంగనపల్లి వెంకటరమణ

పల్లె బాట

నేడు భోగీ మంటలతో సం'క్రాంతి'!
267 ఆర్‌టిసి బస్సుల కేటాయింపు



పట్టణం పల్లెబాట పట్టింది. తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి. ఇటువంటి ప్రాకృతిక, సాంస్కృతిక పండుగను ఇంటిల్లిపాదీ జరుపుకోనుండడంతో పట్టణ, నగరాలనే తేడా లేకుండా ఖాళీ అవుతుండడం గమనార్హం. దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి పెద్దఎత్తున ప్రజానీకం గ్రామాలకు పరుగుపెడుతోంది. ఆంధ్రుల అతిపెద్ద పండుగ సంక్రాంతి. ఇటువంటి ప్రాకృతిక మార్పులతో కూడిన పర్వదినం తరాల తరబడి సంప్రదాయంగా వస్తోంది. నవంబర్, డిసెంబర్ నెలల నుంచే ప్రజానీకం బస్సులు, రైళ్లు, విమాన రిజర్వేషన్లు చేసుకోవడం తెలిసిందే. ముందుజాగ్రత్త లేకపోతే మరో సంక్రాంతి కోసం వేచి చూడాల్సిందే.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/రాయచోటి

జిల్లాలో సంక్రాంతి లక్ష్మీ పరుగులు పెడుతోంది. ఉమ్మడి జిల్లాలోని 4,444 గ్రామ సీమలకు నిండుదనాన్ని చేకూర్చింది. తెలుగింట పెద్ద పండుగ కావడంతో దేశంలోని పలు పట్టణాలు, నగరాలు ఖాళీ అవుతున్నాయి. ఈ నెల 11 నుంచి పాఠశాలలు సెలవులు ప్రకటించడంతో పట్టణాలు, నగరాల్లోని ఉంటున్న గ్రామీణుల పిల్లలు, ఆత్మీయులు క్రమంగా పల్లెబాట పట్టారు. దేశం ఆత్మ గ్రామ సీమల్లో దాగి ఉందనేది మహాత్మాగాంధీ వాక్కు నిజరూపం దాల్చుతోంది. దేశంలోని ప్రధాన నగరాలైన చెన్నయ్, బెంగళూరు, ముంబయ్, హైదరాబాద్ లాంటి ప్రధాన నగరాల నుంచి పలువురు స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. జిల్లా కేంద్రాల్లో ఉంటున్న ఉద్యోగులు గ్రామాలకు బయల్దేరారు. దేశంలోని ప్రధాన నగరాల్లో గ్రామీణుల పిల్లలు సాఫ్ట్‌వేర్లు, ఇంజినీర్, కాంట్రాక్టర్లు, వ్యాపారులు, వివిధ రకాల ఉద్యోగాల్లో ఉంటున్నారు. అందరికీ సంక్రాంతి ప్రధాన పండుగ కావడంతో బస్సులు, రైళ్లు, ఇతర ప్రయివేటు వాహనాలన్నీ రద్దీగా మారాయి. జిల్లాలో నవంబర్‌లో సంభవించిన వరద ముంపు ఛాయలు సద్దుమణగలేదు ఫలితంగా రైతన్నలు ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా కనిపిస్తోంది. సంక్రాంతికి పంట దిగుబడులు చేతికందేవి. ఇప్పటికి వరి దిగుబడులు ఆశాజనకంగా రావడంతో మోస్తరు క్రయవిక్రయాలు ఊరటనిచ్చింది.

సంక్రాంతిని పురస్కరించుకుని ఆర్టీసీ 267 సర్వీసులను నడుపుతోంది. ఈనెల నుంచి 17వ తేదీ వరకు ఆర్టీసీ రాకపోకల షెడ్యూల్‌ను ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ ప్రకటించారు. అయితే ఈదఫా ఛార్జీల పెంపు లేకపోవడం స్వల్ప ఊరటను కలిగించినట్లు తెలుస్తోంది. షెడ్యూల్‌లో భాగంగా 10వ తేదీన చెన్నయ్, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ ప్రాం తాలకు 18 బస్సులు, 11న 26, 12న 41, 13న 43, 14న ఒక బస్సు చొప్పున కేటాయించారు. తిరుగు ప్రయాణం నిమిత్తం ఈ నెల 15వ తేదీన 20, 16న 77, 17న 32, 18న తొమ్మిది చొప్పున సర్వీసులు నడుపుతు న్నట్లు ప్రకటించారు. వీటితోపాటు జిల్లా కేంద్రం నుంచి తిరుపతి, నెల్లూరు, కర్నూలు ప్రాంతాలకు అదనపు బస్సులు నడుపుతుండడం గమనార్హం.

చీకటి జిఒ ప్రతులు దగ్ధం

ప్రజాశక్తి - రాయచోటి

చీకటి జీవో వ్యతిరేక పోరాట రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ చీకటి జీవో ఒకటి ప్రతులను శుక్రవారం భోగి మంటల్లో వేసి దగ్ధం చేసింది. కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ న్యాయవాది ఈశ్వర్, ఆర్గనైజింగ్ కన్వీనర్ విశ్వనాథ నాయక్, ఎంఆర్ పిఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డయ్య అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు టి.సుగువాసు ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వాలు కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ ప్రజల బావా ప్రకటన స్వేచ్ఛను హరించే ఇలాంటి చీకటి జీఒ ను తీసుకురాలేదని పేర్కొన్నారు. ఈ ఘనత నియంతృత్వ ధోరణిలో పాలన సాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని విమర్శించారు. బ్రిటిష్ కాలంలో 1861లో ఆనాటి స్వాతంత్ర్య పోరాట యోధులను అణచి వేయడానికి తీసుకొచ్చిన సెక్షన్ 30 ప్రకారం ప్రభుత్వాలు రోడ్ షోలకు, ర్యాలీలకు అనుమతి ఉందని, జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన జీవో నంబర్ ఒకటి వల్ల చివరకు ప్రజలు అర్జీలు పెట్టుకునే హక్కు కూడా లేకుండా చేశారని వాపోయారు. ఇది రాజ్యాంగ మనకు కల్పించిన ఆర్టికల్ 19కు పూర్తిగా విరుద్ధమైనదని అన్నారు.



జిఒ ప్రతులను దగ్ధం చేస్తున్న నాయకులు

రాజ్యాంగానికి విరుద్ధంగా జీవోను తీసుకొచ్చిన జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే హక్కు లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం జీవోను వెనక్కి తీసుకునేంత వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. అనంతరం అఖిలపక్ష నేతలు భోగి మంటల్లో జీవో ప్రతులను వేసి దగ్ధం చేశారు . కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ కోటేశ్వరరావు, సిపిఎం రామాంజులు, జనసేన రామా శ్రీనివాసులు హసన్‌బాష, కాంగ్రెస్ పార్టీ చెన్న కృష్ణ హఫీజుల, లంబాడ సంఘం శంకర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణప్ప, ఎంఎస్‌పి పల్లం నాగేంద్ర, సాంబశివ, బిఎస్‌పి నాగార్జున, రజక, వడ్డెర విద్యావంతుల వేదిక మారుతి, శంకర్, చల్లారెడ్డయ్య, కుంచపు, రెడ్డయ్య, రామకృష్ణ, బిసి నాయకులు శివప్రసాద్ నాయుడు, తొగటవీర క్షత్రియ సంఘం రామచంద్ర దళిత బహుజన ఫ్రంట్ జగన్, రైతు సంఘం రంగారెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి సుధీర్ కుమార్, న్యాయవాదుల సంఘం ఎలక్ట్రికల్ అసోసియేషన్ అస్లాం, దళిత మిత్ర నరసింహులు పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : 'చింతల'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సాగిస్తున్న పాలన సాగిస్తున్నారని మ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నగిరిమడుగు పంచాయతీ బురుజుగడ్డ, నగిరిమడుగు, వెలగపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరిగి మూడున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన లబ్ధిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి సిఫారసులు లేకుండా అర్హులందరికీ గడప వద్దకే పథకాలు అందిస్తోందన్నారు. మేనిఫెస్టోలోని 98 శాతం హామీలను సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే అమలు చేశారన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతోందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో పేదలకు ఇన్ని సంక్షేమ పథకాలు అందలేదన్నారు. పేదల కష్టాలను తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, తహాశీల్దార్ ఫిరోజ్ ఖాన్, ఇరిగేషన్ ఎఇ రామచంద్ర, ఎఒ హేమలత, విద్యుత్‌శాఖ ఎఇ జాకీర్, నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

విష్ణు సహస్రనామ శ్లోకాలపై పోటీలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఒకటో తేదీన విద్యార్థులకు అచ్యుతాష్టకం, విష్ణు సహస్రనామ శ్లోకాలపైన పోటీలు నిర్వహించామని ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు కొత్త నరసింహులు, అరవ రమణయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలు ఉమ్మడి కడప జిల్లా కేంద్రం శంకరాపురంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం 10 గంటల నుండి జరగనున్నట్లు తెలిపారు. 10 ఏళ్లలోపు విద్యార్థులకు అచ్యుతాష్టకంపై, 15 ఏళ్లలోపు విద్యార్థులకు విష్ణు సహస్రనామ శ్లోకాలపై పోటీలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ రెండు విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. ఈ పోటీలకు జిల్లాలోని అన్ని పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు ఈ విషయాలపై విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చి పోటీలో పాల్గొనేటట్లు చూడాలని కోరారు. పూర్తి వివరాలకు తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కడప జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ టి.గోపి బాబును సంప్రదించాలన్నారు.

కెవికెలో చిరుధాన్యాలపై అవగాహన

ప్రజాశక్తి-కలికిరి

అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ చిరుధాన్యాల్లో పోషక విలువలు ఉంటాయన్నారు. చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని తెలిపారు. చిరుధాన్యాలతో వివిధ వంటకాలను తయారు చేసుకోవడంపై ప్రదర్శన నిర్వహించారు. చిరుధాన్యాలతో ఆర్థిక స్వావలంబన చేకూరే దిశగా అడుగులు వేయాలని శాస్త్రవేత్తలు మహిళామణులను ప్రోత్సహించారు. చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులతో ఆర్థిక స్వావలంబన గురించి మహిళలు తమ అనుభవాలను ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులతో పంచుకున్నారు. చిరుధాన్యాలతో కొర్ర పాయసం, రాగిసంగటి, జొన్న మిక్చర్, కొర్ర బిస్కెట్ వంటి వంటకాలు తయారుచేసి కార్యక్రమంలో పాల్గొన్న వారికి వడ్డించారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వి.సుమతి, పెరుమాళ్ళపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.శాంతి ప్రియ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఐ.జ్యోతి (గృహ విజ్ఞాన శాస్త్రం), డాక్టర్ ఎ.శ్రీనివాసులు (ఉద్యాన శాస్త్ర విభాగం), స్వయం ఉపాధి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వి.సుమతి



ప్రార్థనలు చేస్తున్న తమిళ దర్శకుడు శంకర్

పెద్దదర్గాలో దర్శకుడు శంకర్ ప్రార్థనలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కడప అమీన్ పీర్ దర్గాలో ప్రముఖ సినీ దర్శకుడు శంకర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం దర్గాకు విచ్చేసిన ఆయనకు సంప్రదాయం ప్రకారం దర్గా ముజావర్లు ఘన స్వాగతం పలికారు. పత్యేక ప్రార్థనలు నిర్వహించి దర్గా విశిష్ఠతను అడిగి తెలుసుకున్నారు. ప్రార్థనలలో ఆర్ట్ డైరెక్టర్ ముత్తు రాజు, అసోసియేట్ డైరెక్టర్ భరత్, కో-డైరెక్టర్ సుందర్‌రాజ్, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

తాత్కాలిక సర్దుబాటు రద్దు చేయాలి : ఫ్యాప్టో

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు రద్దు చేయాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యాశాఖ ఏడి మునీర్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రూటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇక్బాల్, ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ షేక్.మహమ్మద్ ఇర్షాద్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, ఏపీటీఎఫ్ (257) రాష్ట్ర నాయకులు గురవయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించి బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ ప్రస్తుతం కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉందన్నారు. ఈలోపు ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు చేస్తామని, గతంలో ప్రమోషన్ కోసం విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు హైస్కూల్స్‌లో సర్దుబాటు చేసి వారికి రూ.2,500 చెల్లిస్తామని విద్యా కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారని తెలిపారు. కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఇచ్చిన రెండు ఉత్తర్వులు ఒకదానికి ఒకటి భిన్నంగా ఉన్నందున ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళంలో ఉన్నారని చెప్పారు. కాబట్టి ప్రక్రియను మొత్తం వాయిదా వేయాలని కోరారు.

రోడ్డు టాక్స్ పెంపును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి నుంచి 30 శాతం రోడ్ టాక్స్‌ను పెం చుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసం హరించు కోవాలని సిఐటియు నగర అధ్యక్షులు పి.చంద్రారెడ్డి, కడప లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్య దర్శి జి. ఈశ్వరయ్య, సిఐటియు నగర కార్యదర్శి మహబూబ్ తార డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని పాత బస్టాండ్‌లో ఉన్న సిఐటియు నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రవాణా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర భారంగా మారబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు సగటున 30 శాతం పైనే ఈ భారం ఉంటుందని పేర్కొ న్నారు. గతంలో ఉన్న టాక్స్‌ను విపరీతంగా పెంచ డం వల్ల అన్ని రకాల సరుకు రవాణా మీద తీవ్ర భారం పడే ప్రమాదముందని చెప్పారు. రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, దీన్ని గట్టెక్కిచ్చే చర్యలు చేపట్టక పోగా పన్నుల భారంతో సతమతమయ్యేలా చేయటం ప్రభుత్వానికి ఏమాత్రం తగదని విమర్శించారు. లారీలు, ఆటోలు తదితర వాహనాల మీద రకరకాల భారాలు మోపటం వల్ల కార్మికులకు ఉపాధి తగ్గే అవకాశం ఉందన్నారు. భారీగా పెంచిన గ్రీన్ టాక్స్‌ను తగ్గించాలని డిమాండ్ చేస్తుంటే, మళ్ళీ రోడ్డు టాక్స్ పెంచడం ఏరకంగా సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇలాంటి విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రారెడ్డి

మైనార్టీల సంక్షేమం కోసం కృషి

ప్రజాశక్తి - కడప

ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాష పేర్కొ న్నారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని 43వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఏ. శ్రీలేఖ, ఇన్‌ఛార్జి పి.రెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో రవీంద్ర నగర్ సచివాలయం-5 పరిధిలోని రవీంద్రనగర్, కాగితాలపెంట వద్ద గల పలు వీధులలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, వైసిపి యువ నాయకులు ఉమైర్, నాయకులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్ మెల్విన్ జోన్స్ సేవలు ప్రపంచ వ్యాప్తం

ప్రజాశక్తి- కడప అర్బన్

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్‌ను స్థాపించిన అమెరికాకు చెందిన మెల్విన్ జోన్స్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా అప్రతిహతంగా కొనసాగుతున్నాయని లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మానస చిన్నపరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక హోటల్ గ్రాండ్ ఇన్‌లో మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లయన్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ సాధారణ ఇన్సూరెన్స్ ఏజెంటుగా జీవితాన్ని ప్రారంభించిన ఆయన సాటి మనిషి అవసరాలు తీర్చడంలోగల ఆనందం గురించి తెలుసుకున్నారని పేర్కొన్నారు. సేవా గుణం ప్రపంచ వ్యాప్తంగా అందరినీ ఆకర్షించడంతో లక్షలాది క్లబ్బు ఏర్పడ్డాయని, నేటికీ విజయవంతంగా సేవలు అందిస్తున్నాయని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి మాట్లాడుతూ క్లబ్ ద్వారా వ్యక్తి, సమాజ నిర్మాణాలు జరుగుతాయని, సహాయ గుణం ద్వారా మనిషిలో నైతిక విలువలు పెరుగుతాయన్నదే లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ అభిప్రాయమన్నారు. ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్, లయన్ కొండూరు జనార్దన రాజు, కొండారెడ్డి, లయన్ చిన్నప్పరెడ్డి, లయన్ రాజశేఖర్, ఓం శాంతి పవన్ కుమార్, నారు నాగరాజ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.వి.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం పిఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జమాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రామచంద్రారెడ్డిని గెలిపించుకుం దామని నిర్ణయించారు. పిఆర్‌టియు రాష్ట్ర బాధ్యులు గుజ్జల తిరుపాల్, రామకృష్ణం రాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వనాథరెడ్డి మోపూరు వెంకట శివారెడ్డి, డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగభూషణ్ రెడ్డి, విజయ్ కుమార్, వైయస్‌ఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు అమర్, ఎస్ ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, గంగరాజు యాదవ్, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, సుబ్బరాజు యాదవ్, అపూస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, పిఆర్టియు గౌరవాధ్యక్షులు గోపాల్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపా ధ్యాయుల సమస్యలకు పరిష్కరిస్తానని, వీటినే మేనిఫెస్టోలో పెట్టి అమలు చేస్తానని చెప్పారు. ముఖ్యంగా సిపిఎస్ రద్దు, ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య త్వరితగతిన పరిష్కరించి ఉప విద్యాశాఖ అధికారి పోస్టులను, డైట్ లెక్చరర్స్ పోస్టులను, జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ పోస్టులను, మండల విద్యాశాఖ అధికారుల పోస్టులను భర్తీ చేయుటకు కృషి చేస్తానని పేర్కొన్నారు. వీటితోపాటు 17 సమస్యలు, కోర్కెల డిమాండ్లకు కట్టుబడి ఉన్నానని తెలిపారు.

లోకేష్‌ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి- కడప అర్బన్

యువగలం 400 రోజులు, 4000 వేల కిలోమీటర్లు నడచి తెలుగుదేశం పార్టీ మళ్లీ 2024లో అధికారం చేపట్టాలని నారాలోకేశ్ తలపెట్టిన పాద యాత్ర విజయవంతం కావాలని జిల్లా నాయకులు ఆకాంక్షించారు. శుక్రవారం హైదరాబాదులో నారా లోకేష్‌ను కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకేష్‌ను కలిసిన వారిలో క్రిష్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.పి.సురేష్, రాష్ట్ర ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మలపాటి సుబ్బరాయుడు ఉన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీసీ డైరెక్టర్ రాజారెడ్డి

ప్రథమ స్థానంలో పీలేరు ఆర్‌టిసి : డైరెక్టర్

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు ఆర్టీసీ డిపో కమర్షియల్ పరంగా ప్రథమ స్థానంలో ఉందని ఆర్టీసీ డైరెక్టర్ రాజారెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి జగదీష్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండులో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఆర్టీసీకి కమర్షియల్ గా నెలవారీ రూ.36 లక్షలు ఆదాయం వస్తోందని అన్నారు. అందులో పీలేరు డిపో నుంచి రూ.16 లక్షలు, మదనపల్లె నుంచి రూ.14 లక్షలు ఆదాయం లభిస్తుందని చెప్పారు. పీలేరు ఆర్టీసీ ప్రాంగణం, స్థానిక చిత్తూరు రోడ్డులో ఎన్వోటీ 15 సంవత్సరాలు, బీఓటీ 33 సంవత్సరాలకు వ్యాపార వేత్తలకు ఖాళీ స్థలాల అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో 126 డిపోలు ఉన్నాయని, నాడు-నేడు పథకంలో వంద డిపోలు ఎంపిక అయ్యాయని, అందులో పీలేరు మోడల్ బస్టాండ్ పనులకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎం బండ్ల కుమార్, సీఐ ధనుంజయలు, ఎంఎఫ్ హరినాథరెడ్డి, ఎస్టీఐ సుధాకర్ నాయక్, బస్టేషన్ మేనేజర్ రెడ్డెప్ప, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

కవి అబ్దుల్ ఖాదర్‌ను పరామర్శించిన కిషోర్

ప్రజాశక్తి-కలికిరి

జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, ప్రముఖ రచయిత అధికార భాషా సంఘం ఎస్‌వియు పాలక మండలి పూర్వ సభ్యులు వేంపల్లి అబ్దుల్ ఖాదర్ ను, ఆయన స్వగృహానికి వెళ్లి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల బెంగళూరులో యూరాలజీ ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న అబ్దుల్ ఖాదర్‌ను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. పునరారోగ్యవంతులు కావాలని ఆకాంక్షించారు. కలికిరి జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి ఎస్.హనీఫ్ కూడా అబ్దుల్ ఖాదర్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు ఎస్.నిజాముద్దీన్, ఉపాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మాజీ ఎంపిపి రహంతుల్లా, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సహదేవరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు అగస్త్రీశ్వర్, ట్రెజరర్ సెల్ అధ్యక్షుడు వర్మ, మాజీ జడ్‌టిసి మాలతి, అంకాలమ్మ ట్రస్ట్ అధ్యక్షుడు మల్‌రెడ్డి, నాయకులు రమేష్, సామాజిక కార్యకర్త సూఫీ, సనావుల్లా, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసిల ఐక్యతే టిడిపి బలం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బిసిల ఐక్యతే టిడిపి బలమని జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దేవత నగర్‌లోని టిడిపి కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో కార్పొరేషన్లకు వేలకోట్ల నిధులు, సబ్సిడీలు ఇచ్చి చాలా మందిని ప్రోత్సహించిందని తెలిపారు. ఈ ప్రభుత్వంలో చేస్తే ఒక్క రుపాయి నిధులు, కార్పొరేషన్లు లేవని, పేరుకు పదవులు ఇచ్చారని, ఆర్థికంగా ఎప్పుడు ఎదుగుతారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని టిడిపి పార్టీకి చెందిన ప్రతి ఒక్కరు పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా బాబు, పర్వీన్ తాజ్, యాలగిరి దొరస్వామి నాయుడు, గుత్తికొండ త్యాగరాజు, మోడం సిద్ధప్ప, ముసలికుంట నాగయ్య, వెంకటరమణ, బడుగు వాసు యాదవ్, రాజా, జనార్దన్, చిన్నికృష్ణ శ్రీరాములు, రామిశెట్టి, నీలకంఠ, ఆయు భాషా, భాస్కర్, అంజి, అశోక్, అలంవలి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఐ నాగేంద్ర

కవాతుతో క్రమశిక్షణ అలవడుతుంది : సిఐ

ప్రజాశక్తి- కలకడ

కవాతు నిర్వహించడం వల్ల సిబ్బందిలో క్రమశిక్షణ అలవాటు అవుతుందని సిఐ నాగేంద్ర అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కలకడ సర్కిల్ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆట స్థలంలో పోలీసులకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సమయ పాలనపాటించాలన్నా, క్రమశిక్షణకు అలవాటు పడాలన్నా కచ్చితవంగా కవాతు నిర్వహించాలని ఆదేశించారు. కవాతు ఉదయం నిర్వహించడం వల్ల సిబ్బందిలో ఉన్న నిర్లక్ష్యం, అసహనం తొలగిపోయి చురుకుతనంతో సిబ్బంది పనిచేయడానికి ఎంతో దోహదపడతాయని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిప్పేస్వామి, ఎఎస్ఐ బాలకృష్ణుడు, హెడ్‌కానిస్టేబుల్స్ నాగరాజా, సునీల్ శశికుమార్, రెడ్డి బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సుఖవ్యాధులపై మహిళలకు వివరిస్తున్న వైద్య సిబ్బంది

సుఖవ్యాధులపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి - బి.కొత్తకోట

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో కృషి సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి, టిబి, సుఖవ్యాధులపై మండలంలోని బడికాయపల్లిలో ప్రజలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు గ్రామంలో ప్రజలకు వ్యాధి ఏవిధంగా సంక్రమిస్తుంది, వ్యాధి లక్షణాలు, వ్యాధి నివారణ మార్గాలు గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం కేన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి, టిబి, సుఖవ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైద్యశాఖ జారీ చేసిన సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ జబ్బులకు ఉచితంగా నిర్ధారణ పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో కృషి సంస్థ ఒఆర్‌డబ్ల్యు జి.భారతి, ఆశా వర్కర్ శివమ్మ, ఎఎన్ఎం రత్నమ్మ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే ప్రజాబాట

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రజాబాట ముఖ్య ఉద్దేశ్యమని జనసేన నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ తమ నాయకుడు నీతి, నిబద్ధత కలిగిన వ్యక్తని కొనియాడారు. ప్రజల కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. అనంతరం డిబిఎన్ పల్లె, భువనగిరి పల్లె, కొండ్లోపల్లె, ఊటుకూరు గ్రామాలలో పవనన్న పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు కరుణాకర్ రాజు, కత్తి సుబ్బరాయుడు, అతికారి దినేష్, పోలిశెట్టి శ్రీనివాసులు, శంకరయ్య, భాస్కర్ పంతులు, బాల సాయి, గోపి, ఆచారి, నందలూరు, సిద్దవటం, సుండుపల్లె జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు : ఎస్ఐ

కలకడ: కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించే కోడిపందేలు నిర్వహించిన, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామీణ ప్రాంతాల్లో కోడి పందేలు, పేకాట, నాటుసార తయారీ, అమ్మకాలు తదితరులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, కేసును నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని పేర్కొన్నారు. గతంలో పేకాట, కోడి పందేలు ఆడిన పాత నేరస్తులను బైండ్ ఓవర్ చేయించి స్థానిక తహాశీల్దార్ ముందు హాజరపరిచి సొంత పూచీకతుపై బెయిల్ ఇస్తామన్నారు. **ఓబులవారిపల్లి :** మండల పరిధిలో కోడి పందేలు నాటు సారా పేకాట స్థావరాలపై ప్రత్యేక మెగా ఉంచామని ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కోడి పందేలు, పేకాట, నాటు సారా మొదలగునవి నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బ్రహ్మయ్య సేవలు మరవలేనివి

వీరబల్లి: మాజీ మంత్రి కీ.శే. పసుపులేటి బ్రహ్మయ్య సేవలు మరలేనివని టిడిపి వీరబల్లి మండల అధ్యక్షులు భానుగోపాల్‌రాజు పేర్కొన్నారు. శుక్రవారం పసుపులేటి బ్రహ్మయ్య జయంతి సందర్భంగా మండలంలోని టిడిపి నాయకులు, అభిమానులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. అనంతరం వీరబల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు మాట్లాడుతూ పసుపులేటి బ్రహ్మయ్య హయాంలో రాజంపేట నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెంది ందని గుర్తు చేశారు. పార్టీ, రాజంపేట అభివృద్ధి కోసం బ్రహ్మయ్య చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు రామకృష్ణం రాజు, మండల ప్రధాన కార్యదర్శి తోళ్ళ సురేంద్ర, తెలుగుయువత పార్లమెంట్ కార్యదర్శి నేతి రమేష్ బాబు, తెలుగు యువత మాజీ జిల్లా కార్యదర్శి సుధాకర్ రాజు, మండల బీసీ సీనియర్ నాయకులు తుమ్మల రమేష్, తిమ్మయ్య, రామక్రిష్ణమరాజు, పవన్ కుమార్ రెడ్డి, మైనారిటీ నాయకులు రహంతుల్లా, ఐటిడిపి నాయకులు పవన్, వినయ్ పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

బి.కొత్తకోట: పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపిడిఒ శంకరయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పర్యావరణం విపరీతంగా కాలుష్యమైందన్నారు. సమాజంలో కృక్షసంపద రోజు రోజుకి కరిగిపోతున్నదన్నారు. దీని ద్వారా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల ఆక్సిజన్ శాతం పెరిగి ఆరోగ్యంగా జీవించవచ్చునన్నారు. దీనిని ద ృష్టిలో ఉంచుకొని ఎంపిడిఒ కార్యాలయంలో మొక్కలు నాటించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానానికి ప్రజలంతా మొక్కలు నాటి వాటిని పోషించాలన్నారు. పంచాయతీ సిబ్బంది పాపన్న, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న పంచాయతీ కార్యాలయ సిబ్బంది

శీతాకాలంలో దుంప సాగు భళా



సాగులో ఉన్న బంగాళాదుంప పంట

ప్రజాశక్తి - రామసముద్రం

శీతాకాలంలో బంగాళాదుంప సేద్యానికి అనువైన వాతావరణం ఉంటుంది. మండలంలోని రైతులు బంగాళాదుంప పంటలు అత్యధికంగా వేస్తున్నారు. ముఖ్యంగా అక్టోబర్ ఆఖరు నుంచి ఫిబ్రవరి రెండో పక్షం వరకు బంగాళాదుంప సాగు చేపట్టేందుకు అనుకూలంగా ఉంటుందని, స్వల్పకాలంలో పండించే పంట కాబట్టి ఈ సంవత్సరం దాదాపుగా వంద ఎకరాల్లో రైతులు బంగాళా దుంప సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతానికి సమీపంలోని కోలారు, మాలూరు, చింతామణి, శ్రీనివాసపురం ప్రాంతాలనుండి విత్తనాలు 50 కిలోల విత్తనం బస్తా రూ.1100 కొనుగోలు చేశారు. ఈ దుంప రకాల్లో కెఎఫ్, కుఫ్రీ పేరిట లాలిమ, బాద్‌షా, చంద్రముఖి, సింధుర్, తదితర రకాలు ఎన్నుకున్నారు. దుంప విత్తనాలు త్వరగా మొలకెత్తటానికి (నిద్రావస్థను తొలగించడానికి) శీతల గిడ్డంగుల నిల్వ నుండి తీసిన విత్తనాలు కొనుగోలు చేస్తుంటారు.

అనుకూల వాతావరణం : బంగాళాదుంప సాగుకు ఈ ప్రాంతం చల్లని వాతావరణం కాబట్టి పగటి ఉష్ణోగ్రత 32 సెల్సియస్, రాత్రిళ్లు 15-20 సెల్సియస్ మధ్య చాలా అనుకూలంగా ఉంటుంది కాబట్టి ఎక్కువ మంది రైతులు ఈ సీజన్లో బంగాళా దుంప సేద్యం వైపు మొగ్గుచూపుతున్నారు. నీటి పారుదల గల ఇసుక లేకుంటే ఎర్ర గరప నేలలు, కండ నేలలు అనుకూలంగా ఉంటాయి. విల్ట్ నెలలు అనుకూలించక రైతులు నష్టపోతారు. 110 రోజుల్లో పంటకొచ్చే కుఫ్రీ సింధూర్ రకం రామసముద్రం మండలాల్లో పండించటానికి, నిల్వకు అనువైంది. ఇది లేట్ బ్లైట్ తెగులును తట్టుకుంటుంది.

దిగుబడులు : దుంప సాగులో ఎకరాకు 9-10 టన్నుల దిగుబడినిస్తుంది. రైతుకు ఒక ఎకరం పంట వేసుకోవడానికి విత్తనాలు 8 నుండి 10 బస్తాలు అవసరమని. ఒక్కో బస్తకి 20 నుండి 30 బస్తాలు దిగుబడి వస్తుందని రైతులు అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణం అనుకూలిస్తే దుంప రైతులు లాభల బాటలో సాగుతారు. బెంగళూరు, చెన్నై, పాండిచేరి , వేలూరు, హైదరాబాద్, లాంటి బహిరంగ మార్కెట్లో ఒక్కో బస్తా ధర రూ.800 నుండి రూ.వెయ్యి రేటు పలుకుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి సందడి

ప్రజాశక్తి రాయచోటి

బంధువులు, ఆత్మీయుల కలయికతో సంక్రాంతి పండగ గ్రామాలలో ప్రారంభమైంది. ఇప్పుడే ఏవాహనమైనా గ్రామాలవైపే రాకపోకలు సాగిస్తున్నాయి. పెద్ద పెద్ద నగరాల నుంచి పట్టణాలల్లోనుంచి ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, కొత్త అల్లుళ్లు, బంధుగణాలందరూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలకు చేరుకుంటున్నారు. చాలామంది గ్రామాలలో ఉండేవారు చదువుల కోసం, ఉద్యోగం కోసం, ఇతర కూలీలు పనుల కోసం అన్నమయ్య జిల్లా నుండి ఎక్కువమంది తిరుపతి , బెంగళూరు, హైదరాబాదు, విజయవాడ, హైదరాబాదు, చెన్నైతో పాటు పలు ప్రాంతాలలో ఉంటున్నారు. వారందరూ గ్రామాల బాటపడుతున్నారు. అందరు సొంత గ్రామాల్లోని తమ నివాసాలకు సంక్రాంతి పండుగకు వస్తూ ఉంటారు. దీంతో పల్లెలన్నీ సందడి నెలకొంది. శనివారం భోగితో ప్రారంభమై మూడు రోజుల పాటు కనుమ వరకు పండుగ హడావుడి ఉంటుంది. ఇప్పటికే చాలా మంది కొత్త గుడ్డలు తీసుకున్నారు. ఇంకా చాలామంది కొత్త దుస్తులు, ఇతర సరుకులు కొనడానికి పట్టణాలకు చేరుకున్నారు.

షాపులలో సందడి : జిల్లాలో రాయచోటి, మదనపల్లె, రాజంపేట, పీలేరు, తమ్మలపల్లి ఇతర ప్రాంతాలను తోపాటు జనంతో షాపులన్నీ రద్దీగా ఉన్నాయి. సంక్రాంతి పండగ రావడంతో ప్రజలందరూ వస్త్ర దుకాణాలు, బంగారు నగలు దుకాణాలు, పాదరక్షకులు, నిత్యవసర దుకాణాలు, ఫ్యాన్సీ



పిండి వంటలు తయారీలో ప్రజలు



పల్లెల్లో గంగిరెద్దులు

ఇతర షాపులలో సామగ్రి కొనుగోలుతో ఎక్కడ చూసినా పట్టణాలలో దుకాణాలన్నీ కిటకిటలాడుతున్నాయి.

ఆర్టీసీ బస్సులు కిటికీటా : జిల్లాలోని రాయచోటి, మదనపల్లె పీలేరు, తంబళ్లపల్లె, రాజంపేట డిపోల ఆర్టీసీ బస్సులన్నీ కిటకిటలాడుతున్నాయి. వేలాదిమంది విద్య, ఉపాధి, ఉద్యోగం కోసం హైదరాబాదు, బెంగళూరు, విజయవాడ, తిరుపతి, చెన్నై తదితర నగరాల నుంచి సంక్రాంతికి సొంత గ్రామాలకు రావడంతో ఆర్టీసీ బస్సులన్ని కిటకిటలాడుతున్నాయి. అన్నమయ్య జిల్లాలో 40 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ అధికారులు నడుపుతున్నారు. ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా నడుపుతున్నారు.

కొత్త అల్లుళ్లతో సందడి : ఏడాది వివాహం చేసుకున్న వారందరూ వివాహమైన తర్వాత వచ్చే పెద్ద పండగ సంక్రాంతి కావడంతో అల్లుళ్ళందరూ సాంప్రదాయ పద్ధతిగా వస్తుంటారు. దీంతో గ్రామంలో కొత్త అల్లుళ్ల సందడి ఎక్కువగా ఉంటుంది. దీంతో పనులన్నీ కళకళలాడుతున్నాయి.

ఆటల పోటీలు: గ్రామీణ ప్రాంతాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ రకాల ఆట పోటీలు ప్రారంభమయ్యాయి. గ్రామాలలో ముగ్గుల పోటీలు, క్రికెట్, రంగవల్లులు, టెంకాయ, బండరాయి, కోడిపందేలు, వంటావార్పులు ఇతర ఆటలతో గ్రామీణ ప్రాంతాలన్నీ నూతన ఉత్సాహం కనిపిస్తుంది. ఇప్పటికే కొన్నిచోట్ల కొన్ని ప్రాంతాలలో సాంప్రదాయ పద్ధతిగా భోగి మంటలు ప్రారంభించారు.

అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు, తప్పెట్లు, దరువులు, భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు పట్టణంలో ఒకరోజు ముందుగానే ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే మేడా వెంకట మల్లిఖార్జునరెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌ఫెంట్ జీసస్ హైస్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదనం ఉట్టిపడేలా మహిళలు, ప్రజలు నిండైన సంప్రదాయ వస్త్రధారణతో సంబరాలలో పాల్గొని అలరించారు. గొబ్బెమ్మ పాటలు, డబ్బుల మోతలు, గంగిరెద్దుల విన్యాసాలు అహూతులను అలరించాయి. ముందుగా భోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. మహిళలకు రంగవల్లుల పోటీలతోపాటు, పలు వినోద కార్యక్రమాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో కాంతిని నింపాలన్నారు. తెలుగువారికి పెద్ద పండుగైన సంక్రాంతిని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సంక్రాంతి లక్ష్మికి ఆహ్వానం పలుకుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేడా, పోలా సరదాగా డప్పు వాయించి అలరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి, డిఎస్‌పి శివ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్



వాల్మీకిపురం : కోలాటాలు వేస్తున్న విద్యార్థులు



రాజంపేట డప్పు వాయిస్తున్న ఎమ్మెల్యే మేడా, పోలా

ఎం.జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కో-ఆప్షన్ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మండలంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుంటూ వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్‌రెడ్డి, వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి, ప్రిన్సిపల్ పి.లీనాకుమారి, వెలుగు సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** సంస్కృతి, సంప్రదాయాలను ఆచరించడంతో జీవన వికాసం కలుగుతుందని స్థానిక తరిగొండ రోడ్డులోని ఇండియన్ స్కూల్ కరస్పాండెంట్ రమణ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో ముందస్తు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై, పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులు సాంప్రదాయ వస్త్రాలు, హరిదాసు వేషధారణల్లో అలరించారు. అనంతరం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రామాపురం:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద శుక్రవారం ముందస్తుగా ఎంపిడిఒ హైదరవల్లి బోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యాలయంలోని పాత వస్తువులను భోగిమంటలు వేసి సాంప్రదాయబద్ధంగా వెలిగించారు. సంక్రాంతి సంబరాల్లో కార్యాలయం సిబ్బంది శివశంకర్. ఉషారాణి. శోభారాణి సిబ్బంది పాల్గొన్నారు.

హస్తకళల అభివృద్ధికి కృషి

జమ్మలమడుగు : ప్రముఖ పర్యా టక కేంద్రం గండికోటలో ఎగ్జిబిషన్, నూతన లేపాక్షి ఎంపోరియం ఏర్పాటుకు శుక్రవారం పట్టణంలోని స్థానిక గంగమ్మ గుడి సమీపంలో ఉన్న వైఎస్ఆర్ కూరగాయల మార్కెట్ భవన సముదాయాన్ని రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్‌పర్సన్ బడిగింజల విజయలక్ష్మి పరిశీలించారు. పాత బస్టాండ్, మీ-సేవ భవనాన్ని ఆమె తన బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్త కళాకారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి సారథ్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సహకారంతో మరింత కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న హస్తకళాకారులను ప్రోత్సహించేందుకు జిల్లాలో మరిన్ని ఎంపోరియంలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన పులివెందులలో సైతం ఎంపోరియం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు లేపాక్షి పోరియం మేనేజర్ తిమ్మయ్య, కడప ఎంపోరియం ఇన్‌ఛార్జి హుస్సేన్, మాజీ కౌన్సిలర్ జనార్ధన్, రాఘవ, ధరణి, శేఖర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక

పులివెందుల రూరల్ : పట్టణంలోని రంగనాథ్ స్వామి ఆలయంలో పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సిఎం హైస్కూల్లో 1998 బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం కలుసుకున్నారు. నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ఒకరినొకరు ఆప్యాయంగా కలుసుకుంటూ కుశల ప్రశ్నలు, ఆత్మీయ పలకరింపులు చేసుకున్నారు.

ఎమ్మెల్యే ఆగడాలకు హద్దేలేదు : టిడిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అధికార పార్టీ ఎమ్మెల్యే చేస్తున్న ఆగడాలకు హద్దేలేదని టిడిపి ఇన్‌ఛార్జి ఉక్కు ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు శ్రీనివాస్ నగర్‌లో శుక్రవారం ఆయన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలు వివరించారు. ఎమ్మెల్యే చేస్తున్న ఆగడాలకు 2024 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెపుతారన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ముక్తియార్, ప్రొద్దుటూరు రూలర్ మండల కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, రాజుపాలెం కన్వీనర్ దనిరెడ్డి విశ్వనాథరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో విఆర్ఎ మృతి

లింగాల : మండలంలోని పెద్ద కూడల గ్రామంలో విద్యుదాఘాతంతో విఆర్ఎ ప్రతాప్ (37) మృతి చెందారు. ప్రతాప్ తనుకున్న పొలంలో గడ్డి నివారణ మందులు పిచికారి చేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ వైర్లు కాలికి తగిలి పడిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పులివెందుల ఆసుపత్రికి తరలించగా అప్పటికే ప్రతాప్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ శేషారెడ్డి, విఆర్‌ఒలు, సిబ్బంది వెళ్లి ప్రతాప్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. దహన సంస్కారాల కోసం రూ.15వేలు కుటుంబ సభ్యులకి అందజేశారు. మృతునికి భార్య సంతోషమ్మ, ఇద్దరు కుమారులున్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉర్దూ భాషాభివృద్ధికి తోడ్పడాలి : రూట

ప్రజాశక్తి -రాయచోటి టౌన్

ఉర్దూ భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మదనపల్లి పరిశీలకులు కె.హబీబుల్లాఖాన్ అన్నారు. శుక్రవారం రూట అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ హాషిమ్ ఆధ్వర్యంలో ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా శాఖకు సంబంధించిన పోస్టర్లను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషిచేసి ఉర్దూ భాషాభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఉర్దూ భాష స్వాతంత్ర్యంలో తన కర్తవ్యాన్ని నిర్వహించిందని, ఇది కేవలం భాష కాదని ఒక సాంస్కృతి అని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తబ్రెస్ ఖాన్, హుమాయున్ ఖాన్, రూట కార్యదర్శి షిబతుర్ రెహ్మాన్, రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీ, ఇలియాస్‌బాషా, మునవర్‌బాష, ఆరిఫ్, సయ్యద్ బాషా, సదా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి పరిశీలన

ప్రజాశక్తి-రామాపురం

అన్నమయ్య జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం శుక్రవారం అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్ రామపురం మండలం గువ్వల చెరువు పొలం సర్వే నెంబర్లు 109లో 274 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. పోలీస్ శిక్షణకు అనువైన వాతావరణం పాలకొండల సరిహద్దుల్లో ఉండడం వల్ల స్థలాన్ని పరిశీలించారు ఆయన వెంట రాయచోటి డిఎస్‌పి శ్రీధర్, లక్కిరెడ్డిపలె సిఐ వరప్రసాద్, ఎస్ఐ కొండారెడ్డి, ఆర్ఐ రవిశంకర్, గ్రామ రెవెన్యూ అధికారి ఫాతిమా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్-1ను సందర్శించిన ఎమ్మెల్యే, జెసి

దువ్వూరు : మండల పరిధిలోని చల్లబసాయపల్లె సమీపాన ఉన్న ఎస్ఆర్-1 (తెలుగుగంగ జలాశయం)ను శుక్రవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ సాయికాంత్‌వర్మ పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు తెలుగంగ ఎస్‌సి శారద, ఇఇ బాలాజీతో మాట్లాడుతూ డ్యాం గు రించి తెలుసుకున్నారు. నిధులు గురించి, ఆయకట్టు కాలువల గురిం చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఆర్-1 నుంచి ఎస్ఆర్-2 ప్రాజెక్టు దగ్గరికి వెళ్లారు. కార్యక్రమంలో తెలుగు గంగ డిఇలు ప్రసాద్, కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు సంగన లక్ష్మీనారాయణరెడ్డి, సంఘన హరినాథ్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, తెలుగుగంగ అధికారులు పాల్గొన్నారు.

జిఒ సస్పెన్షన్ హర్షణీయం

వేంపల్లె : ఏపి ప్రభుత్వం రహదారులపై బహిరంగ సభలు, ర్యాలీల నిర్వహణకు అనుమతుల్లేవంటూ ప్రభుత్వం జారీ చేసిన అప్రజాస్వామిక చీకటి జిఒ వన్‌ని ఈనెల 23 వరకు సస్పెండ్ చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారి చేయడం హర్షణీయమని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి తెలిపారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని ఇప్పటికైనా జిఒ వన్‌ను ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. సరకు, ప్రయాణికుల రవాణా వాహనాలపై త్రైమాసిక రోడ్డు టాక్స్‌ను 30 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం గర్హనీయమన్నారు. చాలా మంది లారీ ఓనర్లు దివాలా స్థితిలో ఉన్నట్లు తెలిపారు. ఈ పరిస్థితిలో రోడ్డు టాక్స్ 30 శాతం పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది కార్మిక కుటుంబాలు జీవనోపాధి కోల్పోతున్నట్లు ఆయన వివరించారు. పెంచిన త్రైమాసిక రోడ్డు టాక్స్‌ను ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి కోరారు. పెట్రోల్, డీజల్ రేట్లు తగ్గించడంతోపాటు గ్రీన్ టాక్స్ తగ్గించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

వ్యవసాయ శాస్త్రవేత్తగా మైదుకూరు వాసి

మైదుకూరు : కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, మంత్రిత్వ శాఖలో వ్యవసాయ శాస్త్రవేత్తగా తమ మనవడు (మాచనూరు రాఘవయ్య కుమారుడు) పట్టణానికి చెందిన మాచునూరు రవితేజ నియామకమైనట్లు గోశెట్టి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గోశెట్టి నారాయణ మాట్లాడుతూ ఆల్ ఇండియా లెవెల్‌లో జరిగిన వ్యవసాయ శాస్త్రవేత్తల పోటీ పరీక్షల్లో రెండవ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఈ సంద్భంగా డాక్టర్ రవితేజను బంధువులు, సహచరులు, మిత్రులు, శ్రేయోభిలాసులు అభినందించారు.

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వినతి

ఎర్రగుంట్ల : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఆర్‌టిపిపి కాంట్రాక్ట్ కార్మికుల జెఎసి నాయకులు శుక్రవారం ఆర్‌టిపిపి డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజుకు వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు మాట్లాడుతూ జిఒ నంబర్ 11లో ఉన్న వారిని జిఒ నంబర్ 409లోకి తీసు కోవాల న్నారు. క్రమ బద్ధీకరణ అనేది ప్రభుత్వం తీసు కోవలసిన ప్రక్రి యఅని, దానిపై చర్చ జరుగుతోందని డైరెక్టర్ తెలిపారు. జిఒ 11లో ఉన్నవారిని అవకాశం వచ్చినప్పుడు 409లోకి తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి - బి.కొత్తకోట

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు డి.సోహెల్(21) శుక్రవారం మృతి చెందారు. మల్లెలకు చెందిన సోహెల్ ద్విచక్ర వాహనంలో సొంతపనిపై వెళ్తుండగా చంద్రమాకులపల్లి వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 సమాచారం అందించగా చికిత్స నిమిత్తం హుటాహుటిన బి.కొత్తకోటలోని సిహెచ్‌సికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి సోహెల్ పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్యం కోసం మదనపల్లికి తరలించాలని సూచించారు. ఆ యువకుడిని కుటుంబ సభ్యులు మదనపల్లి జిల్లా ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోహెల్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, ఔట్ పోస్ట్ పోలీసులు తెలిపారు.

ఆరుగురు జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలోని మల్లూరు గ్రామ పరిధిలో శుక్రవారం పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ.6200 నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి

ప్రజాశక్తి-కలికిరి

ప్రమాదవశాత్తు బావిలోపడి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. బంధువుల కథనం మేరకు మండలంలోని గుట్టపాలెం పంచాయతీ కె.బర్నేపల్లికి చెందిన వేమారపు భాస్కర్ భార్య ఇంద్రావతి పొలం పనులు చేసుకుంటూ సాయంత్రం నీళ్ల తాగడానికి సమీపంలో ఉన్న బావి దగ్గరికి వెళ్లి నీళ్ల తాగుతుండగా కాలు జారి బావిలో పడి మునిగిపోయింది. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యుల కంగారుపడి చుట్టుపక్కల అంతా గాలించగా రోడ్డు ప్రక్కల బావిలో చనిపోయి తేలేదుతుండడంతో మృతదేహాన్ని వెలికి తీసి దహన క్రియలు నిర్వహించారు.

వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

రైల్లో నుంచి ప్రమాదవశాత్తు కింద పడి ఓ వృద్ధురాలుకి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలోని పునుగుపల్లి వద్ద చోటు చేసుకొంది. మహారాష్ట్రకు చెందిన నిర్మల (68) విజయవాడ నుంచి ధర్మవరంకు రైల్లో బయల్దేరింది. మార్గమధ్యంలోని వాల్మీకిపురం పంచాయతీ పునుగుపల్లి వద్ద రైల్లో నుంచి కింద పడింది. ఈ ప్రమాదంలో నిర్మలకు చేయి విరగడంతో గమనించిన స్థానికులు హుటాహుటిన వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.